


నేటి దినపత్రిక

# సూర్య

www.suryatelugudaily.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

శనివారం 25 , నవంబర్ 2023




# నిరుద్యోగంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం

-తెలంగాణలో ఆరు గ్యారెంటీ స్కీమ్ లు అమలు చేస్తాం

-తొర్రూరు విజయభేరి సభలో ఏఐసీసీ నేత ప్రియాంక గాంధీ



2 లో..



# పార్టీల చరిత్రను పరిశీలించి అభ్యర్థులకు ఓటెయ్యండి



6 లో..

- పార్టీల చరిత్రను పరిశీలించి అభ్యర్థులకు ఓటెయ్యండి
- 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మంచినీళ్లు లేక ఆకలి చావులే దిక్కు
- నాగజ్యోతి గెలుపుతో ములుగు కు మరింత వెలుగు వస్తది...
- ములుగు ఎమ్మెల్యే అభివృద్ధి పనుల కోసం ఏనాడు రాలేదు
- కాంగ్రెస్ కు ఓటు వేస్తే కష్టాలు పాలు ఖాయం.
- అన్ని ఇచ్చిన బిఆర్ఎస్ కావాలో.. ఏమివ్వని కాంగ్రెస్ కావాలో ఆలోచించండి
- కరెంట్ కోతలతో ముప్ప తిప్పలు పెడుతారు
- ఇందిరమ్మ రాజ్యంలో ఎన్‌కౌంటర్లు, కాల్చి సంపుడే కదా
- ఉద్యమకారుల బిడ్డ అయిన బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించండి
- ములుగు ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

## హోమ్ ఓటింగ్ పై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్న ఓటర్లు...



2 లో..

# నిరుద్యోగంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం






**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):**
తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించి బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి గడువు ముగిసిందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ విమర్శించారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలకుర్తి విజయభేరి సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, నయా ఇందిరా గాంధీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ లు ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి రెండు కుమ్మక్కు అయ్యారని విమర్శించారు. బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలు పేదల కోసం చేసింది ఏమీ లేదని, 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అహంకారంతో విర్రవిగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు హత్యలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు చేసిన పిల్లలను తల్లిదండ్రులు బుద్ధి చెప్పినట్లుగానే ప్రజల ఆకాంక్షను మర్చిపోయిన ప్రభుత్వాలకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం త్యాగ్యాలు బలిదానాలతో ఏర్పడిందని రాష్ట్రం పురోగతి సాధించాలంటే తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని అన్నారు. నిరుద్యోగంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే పేపర్లు లీకులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగులు రాక అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇటీవల ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే ఆమె పరీక్ష రాయలేదని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో రెండు లక్షల పైగా ఉద్యోగాలు కల్పించామని, తెలంగాణలోని కాంగ్రెస్ కు విజన్ ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీం లను తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. తెలంగాణ లో యువశక్తి, నారిశక్తి చూస్తే గర్వంగా ఉందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి 18 సంవత్సరాలు దాటిన మహిళలకు ప్రతినెల రూ. 2500, రూ 500 కే గ్యాస్ అందిస్తామన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ప్రతి సంవత్సరం రైతుబంధు రూ. 15 వేలు, కౌలు రైతులకు రూ. 12 వేలు అందిస్తామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా నిరుపేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఇంటి స్థలంతో పాటు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం కోసం రూ.10 లక్షలు అందిస్తామన్నారు. యువ వికాసం పథకం ద్వారా ఉన్నత చదువులకు రూ.5 లక్షలు అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. పది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా కేవలం కేసీఆర్ అభివృద్ధి చెందుతున్నాడన్నారు. కెసిఆర్ ప్రజాధనంతో ఫామ్ హౌస్ లు కట్టుకొని జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. కాలేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు కుంభకోణం జరిగాయని విమర్శించారు. ఈ రెండు ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. తెలంగాణలో బిఆర్ఎస్ కాంగ్రెస్ కే పోటీ ఉంటుందన్నారు. బిజెపి, ఎంఐఎం పార్టీలు బిఆర్ఎస్ కు మద్దతు పలుకుతాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సునామిని ఎవరు ఆపలేరు అన్నారు. పాలకుర్తిలో సేవకురాలు అయిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి లకు మంచి పేరు ఉందని అన్నారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## హెూమ్ ఓటింగ్ పై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్న ఓటర్లు...

**కురవి నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):**
హెూమ్ ఓటింగ్ పై పోలింగ్ కేంద్రాలకు రాలేని ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల నుండి హెూమ్ ఓటింగ్కు ఎన్నికల సిబ్బంది హెూం వోటింగ్ కొరకు ఇళ్లకు రావడంతో వయోవృద్ధులు దివ్యాంగులు ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక హెూమ్ ఓటింగ్ పరిశీలనకు కురవి మండల కేంద్రము లోనే వయోవృద్ధులు కృష్ణారావు దివ్యాంగులు కొమరయ్య ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడారు. ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడంతో బాధలు తీరాయని వారన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం గతంలో ఆటోలలోనూ టూ వీలర్స్ మీద మరి కొంతమంది చేతులలో ఎత్తుకొని తీసుకెళ్లడం ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని నేడా పరిస్థితి లేదన్నారు ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయం సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారని జిల్లా ఎన్నికల అధికారికి, కలెక్టర్ శశాంకకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీడీవో సరస్వతి ఎన్నికల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ అంబేద్కర్ సంఘం మద్దతు: రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య



పర్వతగిరి. నవంబర్24(మేజర్ న్యూస్ సూర్య)బీ–
ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య తెలిపారు వర్ధన్నపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఉద్యోగాల కల్పన భూ సంస్కరణలు పారిశ్రామిక వృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం ఇండ్ల నిర్మాణం భూ పంపిణీ లాంటి అభివృద్ధి పనులు జరిగాయని స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రకటించిన 6 గ్యారంటీలు మరియు మేనిఫెస్టో ప్రజలకు ఉపయోగపడతాయనే నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నామని నరసయ్య వెలువడించారు ఈ సమావేశంలో జిల్లా ప్రచార కార్యదర్శి గడ్డం కిష్టయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మంద రవీందర్ మండల నాయకులు బొడ్డు భాస్కర్ గడ్డం కుమార్ నరుకుడు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు

## పాత్రికేయ కుటుంబానికి పరామర్శ

**రాయపర్తి మేజర్ న్యూస్ సూర్య నవంబర్ 24**



మండల కేంద్రానికి చెందిన సీనియర్ రిపోర్టర్ వలోబోజు రవీంద్రచారి గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్యాపడవద్దని అండగా నేను ఉన్నాని భరోసా కలిపించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుదీర్ రెడ్డి ఆకుల సురేందర్ రావు, సర్పంచ్ గారె నర్సయ్య ఎంపీటీసీ ఐత రాంచందర్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి జడ్పీటీసీ రంగు కుమార్, గబ్బట బాబు,నయీమ్,ఉందాటి సతీష్, మచ్చ సత్యం,ముద్రబోయిన సుధాకర్ తదితరులు పాలొన్నారు.

## బైక్ కొనియ్యలేదని ఆత్మహత్య

వర్దన్నపేట నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ):
క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ తల్లిదండ్రులకు గర్భకోచం మిగిల్చింది. వర్దన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వర్దన్నపేట మండలంలోని రామారం గ్రామానికి చెందిన ఉడుత రాజు (22) తండ్రి కుమారస్వామి యాదవ కులానికి చెందిన డిగ్రీ చదువుతున్న విద్యార్థి తండ్రి బైకు కొనివ్వలేదని మనస్తాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయం చూసి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినాడు. తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వర్ధన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# కాంగ్రెస్ కు ఓటేస్తే నాశనమే..

- గెలిచేది నేనే.. ప్రజల ఆశీర్వాదం నాకే..
- మరిపెడను అన్ని విధాలా అభివృద్ధి చేశా..
- ప్రజలకు అన్ని సంక్షేమాలు అందించా..
- ఓటర్లు నాకు దేవుళ్ళతో సమానం...
- నేను పక్కా లోకల్...
- ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేదు...
- కేసీఆర్ పథకాలు లేని ఇల్లు లేదు...
- డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్










మరిపెడ, నవంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య)బీప్రజలు అభివృద్ధి చూసి ఆలోచన చేయాలని, కాంగ్రెస్ కు ఓటేస్తే అంతా నాశనమే చేస్తారని కాంగ్రెస్ నాయకులకు నిలకడ ఉండదని బీఆర్ఎస్ డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని తానంచర్ల రెవెన్యూ పరిధిలోని తండాలు, బురహాన్ పురం,గుండెపుడి,గిరిపురం, ఎలమంచిలి తండా,వెంకట నాయక్ ,అనేపురం,స్టేజి తండా, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అడుగడుగునా ఆయన ప్రజలు నీరాజనం పలికారు.పూలు, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం చేసిందని, ప్రజలు అభివృద్ధిని చూసి ఓటేయ్యాలన్నారు. ఈ నియోజకవర్గంలో వలస వాదులకు తావులేదని, ఎన్నికలు ముగియగానే మాయమయ్యే నాయకులును ప్రజలు నమ్మరన్నారు.కాంగ్రెస్ నాయకులకు నిలకడ అనేది ఉండదని ఎద్దేవా చేశారు. మరిపెడ మండల ప్రజలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు అందించానని, మరిపెడ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానని, అభివృద్ధిని చూసి ఓటేయ్యాలన్నారు. మరిపెడ ప్రజలు చైతన్య వంతులని, వారు అన్ని విధాల బీఆర్ఎస్ నుంచి లబ్ధి పొందారన్నారు. సీఎం కేసీఆర్ లాంటి నాయకుడు దేశంలోనే లేదని, కేసీఆర్ ప్రజల కోసం పోరాడే వ్యక్తి అన్నారు. రైతులను రాజులుగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మరిపెడ మండల ప్రజలు ఆలోచించి స్థానికుడైన తనను బలపర్చి భారీ మెజార్టీతో గెలిపించాలని, గెలిపించాక మంత్రి హోదాలో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. నాడు ఈ నేల బీడు బారి నెర్రలు బారిందని, కాళేశ్వరం జలాలతో నీరు తీసుకొచ్చి భూగర్భ జలాలు పెంచారని, అదే విధంగా 24 గంటల కరెంటు, రైతు బంధు, భీమా వంటి వాటితో రైతును రాజుగా చేశారన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు.అదే విధంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి చేరిన నాయకులుకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డోర్నకల్ అంటే రెడ్యానాయక్ అని రెడ్యానాయక్ తప్ప మరే నాయకుడికి ఇక్కడ ఓటు అడిగే హక్కులేదన్నారు. ఆయా ప్రచార కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు,జిల్లా బిఆర్ఎస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, మరిపెడ ఎంపీపీ అరుణ రాంబాబు,జెడ్పిటిసి శారదా రవీందర్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నాను.

## ఈ.వి.ఎం., వి.వి.ఫ్యాట్ ల కమిషనింగ్ పరిశీలించిన కలెక్టర్



మరిపెడ,నవంబర్,24,మేజర్ న్యూస్(సూర్య)బీతెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 101-డోర్నకల్ నియోజకవర్గం లోని మరిపెడ సెయింట్ ఆగస్టీన్ స్కూల్ లో స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ శశాంక సందర్శించి ఈ.వి.ఎం., వి.వి.ఫ్యాట్ ల కమిషనింగ్ పరిశీలించారు.డోర్నకల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి నరసింహారావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈవిఎం, వివి ఫ్యాట్ ల కమిషనింగ్ ను పరిశీలిస్తూ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆడిగితెలుసుకున్నారు.అనంతరం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం, బీచ్ రాజుపల్లి,ధర్మారం గ్రామాలలోని ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లో వసతుల కల్పనలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ పై కలెక్టర్ బి.ఎల్.ఓ.లను ప్రశ్నించగా 100% పూర్తి చేశామని తెలిపారు.వారి వెంట సహాయ రిటర్నింగ్ అధికారులు శ్రీనివాసరావు, సునీల్ రెడ్డి, సైదులు, మరిపెడ ఎంపీడీవో దన్సింగ్ బిఎల్ఓ లు రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డోర్నకల్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండా

–కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రనాయక్

–గ్యామ తండాలో బిఆర్ఎస్ ఖాళీ

మరిపెడ,నవంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య)బీ రాబోయే ఎన్నికల్లో డోర్నకల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండా అని కాంగ్రెస్ అభ్యర్థి జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. బర్మావత్ అరుణ్ కుమార్ సమక్షంలో మరిపెడ మున్సిపాలిటీలో గ్యామ తండా నుంచి సుమారు 400 మంది నీ కాంగ్రెస్ అభ్యర్థి రామచందర్ నాయక్ వారికి కండవగప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని డోర్నకల్ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటు, రాష్ట్రంలో టిఆర్ఎస్ అహంకారాన్ని అని అణిచివేతకు గురి అయిన తెలంగాణ ప్రజానీకానికి మధ్య జరుగుతున్న యుద్ధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవి,జి శ్రీను,ఎస్ వీరబాబు, సైదులు, నవీన్,రాకేష్, నెహ్రూ,ఎమ్మనిల్, యూకేష్, నెహ్రూ,భద్రు,కమల, స్వప్న తదితరులు పాల్గొన్నారు



## ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్స్ అందజేత



కేసముద్రం, నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, పెనుగొండ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శుక్రవారం స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కాలేరు యాదగిరి విద్యార్థులు స్టడీ మెటీరియల్ ను సద్వినియం చేసుకోవాలని అన్నారు.స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ ప్రెసిడెంట్ రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్స్ పరీక్షలలో పాల్గొని విజయము సాధించటానికి స్టడీ మెటీరియల్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కృష్ణయ్య,పాఠశాల ఇంఛార్జి హెచ్.ఎం హుస్సేన్ , అంజయ్య,వి.గురునాధరావు,సామ సత్యం, శ్రీనివాస రావు,కొలిశెట్టి భాస్కర్,గిరి కిషన్ ,భీముడు,శ్రీను, యాకమ్మ, సుమతీ, విద్యార్ధులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరువు తెచ్చుకున్న అభ్యర్థి, అతను మళ్ళీ వాపస్ వెళ్తాడు**

**మీకు ఎల్లప్పుడూ అండగా ఉండే నాయకుడిని,మీ కష్టాల్లో తోడుగా ఉన్న నాయకుడిని**

సంగెం: నవంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని షాపూర్ గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారంలో పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో 6 గ్యారెంటీ పథకాలు చెప్పుతున్నరని,కానీ కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదని,నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేక పక్క నియోజకవర్గం నుండి అరువు తెచ్చుకున్నారని,తెచ్చుకున్న అరువు మళ్ళీ వాపస్ పోతారాని,మీకు ఎల్లప్పుడూ గత 15 ఏండ్ల గా అండగా ఉన్నాని,నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మరోసారి ఆశీర్వదిస్తే కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేస్తామని,పేదవారికి గృహలక్ష్మీ పథకం ద్వారా ఎన్నికల అనంతరం ప్రతి ఆడ బిడ్డ అకౌంట్ లో డబ్బులు వేస్తామని అన్నారు..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గతంలో నర్సంపేట లో రెండు సార్లు ఓడిపోయి, పశ్చిమ నియోజకవర్గంకు వచ్చారని,అక్కడ ఆ ప్రాంత ప్రజలు తరిమికొట్టితే నర్సంపేట మళ్ళీ వాపస్ పోయాడని, ఎన్నికలు రాగానే మళ్ళీ మన నియోజకవర్గంకు వచ్చారని అన్నారు.అంతకుముందు తాము గెలిచిన నియోజకవర్గాల్లో ఏమి చేశారో చెప్పాలని,ఇక్కడకు వచ్చి ఏమి చేస్తారో చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు.గత పదేండ్లుగా నేను చేసిన ప్రగతిని చూసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు,ఎంపిపి కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి,రైతుబంధు మండల అధ్యక్షుడు నరహరి, వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

# గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశా.ఆదరించండి



**గడపగడపకు ప్రచారంలో ఎర్రబెల్లి దయాకర్ రావు**





రాయపర్తి మేజర్ న్యూస్ సూర్య నవంబర్ 24 మండలంలోని తిరుమలయపల్లి, రాయపర్తి, గన్నారం, కొండూరు, బురహాన్ పల్లి, కాట్రపల్లి, మురిపిరాల, మహబూబ్నగర్ వివిధ గ్రామాలలో ప్రచారంలో భాగంగా పర్యటించారు. ఎర్రబెల్లికి గ్రామాలలోబతుకమ్మ, కోలాటాలు, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలను ప్రభుత్వం వద్దనుండి అనేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశాను. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారెంటీ కార్డులను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. గతంలో ఎన్నో ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ హయాంలో మంచినీరు,కరెంటు, మౌలిక వసతులు ఎందుకు కల్పించలేకపోయిందో ఒకసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు ఆచరణకు సాధ్యం కానీ హామీల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్లిందని, కాంగ్రెస్ హహంలో (బోరింగ్) చేతిపంపులకాడ బిందెలతోబారులుగా కనిపించేది, కానీ మిషన్ భగీరథతో ఇంటింటికి నల్ల నీరు అందుతుందన్నారు. రాత్రిపూట కరెంట్ కారణంగా అనేకమంది రైతులు విషపురుగుల కాటుకు కరెంట్ షాక్ లకు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తుండడంతో ఇప్పుడు రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోని ప్రజలకు భరోసా, మన సమస్యలను మనమైతేనే పరిష్కరించుకోగలుగుతాం, మన కారు గుర్తుకు ఓటేసి మన సారును గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలు బి ఆర్ ఎస్ ను ఆదరించాలని కోరారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కెసిఆర్ కేటీఆర్ ల సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని, ఐటిఐ కాలేజీ రాయపర్తి మండలానికి తీసుకొస్తాననిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి గుడిపూడి గోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు మూనావత్ నరసింహ నాయక్,అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఆకుల సురేందర్రావు, బందెల బాలరాజు, సర్పంచ్ గారే నరసయ్య, ఎంపీటీసీలు అయిత రామచందర్, బిల్లా రాధిక ,వివిధ గ్రామ సర్పంచులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## "ఇంటింటికి బొట్టు" తో బిజెపి శ్రేణులు



నెల్లికుదురు నవంబర్24 మేజర్ న్యూస్(సూర్య) భారతీయ జనతా పార్టీ ప్రజలలో రోజురోజుకీ మమైకమై ఎదురులేని గెలుపును సాధిస్తుందని జాటోతు జమున అన్నారు.శుక్రవారం మండలంలోని రత్తిరాంతండాలో బిజెపి మండల అధ్యక్షులు చందు రాజు యాదవ్ ఆధ్వర్యంలో బిజెపిఅసెంబ్లీ అభ్యర్థిజాటోతు హుస్సేన్ నాయక్ సతీమణి జాటోతు జమున ఇంటింటికి బొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రచారం చేస్తూబొట్టు పెట్టి ప్రతి ఒక్కరిని కమలం గుర్తుకు ఓటేయాలని కోరారు.అనంతరం జమున మాట్లాడుతూ ప్రజలకు జరిగిన అభివృద్ధి పనులు అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా మోడీ చేసినవేనని,ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోకుండాసమాజం సవ్యంగా నడవాలంటే రాష్ట్రంలో బిజెపిపార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.అధికార పార్టీ ప్రజలను మోసం చేస్తూ కోట్లుకూడబెట్టుకున్నారనిఅన్నారు.హుస్సేన్ నాయక్ తను సంపాదించింది ప్రజలకు పెట్టేవాడే కానీ,ప్రజలసొమ్ము దోచుకునేవాడుకాదని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలోబీజేవైఎం రాష్ట్ర అధికారప్రతినిధి రత్తిరామ్ తండా ఎంపీటీసీ మదన్ లాల్,మండల ఉపాధ్యక్షులు యుగేందర్,మండల ప్రధాన కార్యదర్శి హరికృష్ణ,మండల సీనియర్ నాయకులు కుక్కల ఐలన్న,పాపయ్య,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి శివ సాయి గౌడ్,పాలపిందల మహేష్,సురేష్,రాజు,లక్ష్మణ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా విస్తృత ప్రచారం



మరిపెడ,నవంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య)డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యా నాయక్ గెలుపు తధ్యమన్నారు. శుక్రవారం దంటకుంట్ల గ్రామపంచాయతీ లో సర్పంచ్ భరత్ కుమార్,బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు ప్రవీణ్ తో కలిసి ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య వెంకన్న,భావుసింగ్,వెంకన్న ,వార్డ్ మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మరోసారి మానవత్వం చాటుకున్న ఇల్లంద గ్రామానికి చెందిన ఉపేంద్ర శాస్త్రి

**వర్ధన్నపేట నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ):**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ఉపేంద్ర శాస్త్రి శుక్రవారం రోజున వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో గత కొంతకాలంగా మతిస్థిమితం లేని యువకుడు తిరుగుతుండగా గమనించిన ఉపేంద్ర శాస్త్రి అతనికి స్నానం చేయించి బట్టలు ఇచ్చి ఆహారం తినిపించి అతనిని ఆటోలో తీసుకొని పోలీస్ స్టేషన్ లో పర్మిషన్ తీసుకొని హైదరాబాద్ లో అమ్మ నాన్న అనాధ ఆశ్రమం తీసుకెళ్తానని తెలిపాడు. ఎవరికైనా మతిస్థిమితం లేనివారు కనిపిస్తే తనకు సమాచారం ఇస్తే తన సొంత ఖర్చులతో తీసుకెళ్తానని తెలిపారు. చాలామందికి కంటి ఆపరేషన్ చేయించానాని తనకు డబ్బు ముఖ్యం కాదని సేవా దృక్పథం మానవత్వం అందరూ కలిగి ఉండాలని తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికల ప్రకంపనలు



**సంగెం మండలంలో క్లీన్ స్వీప్ గా కాంగ్రెస్... రేవూరి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక...**

సంగెం:నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని కాట్రపల్లి,పల్లారుగూడా గ్రామాల నుంచి బిఆర్ఎస్ పార్టీ కీ చెందిన 80 మంది మరియు బి ఆర్ ఎస్ పార్టీ వార్డు మెంబర్ దండ పూర్ణచందర్ రావు, లక్ష్మి నారాయణ, దండ సాంబయ్య, గుంటూరు పల్లి బి ఆర్ ఎస్ పార్టీ వార్డు మెంబర్ రాజు మరియు సంగెం కు చెందిన 10 మంది ఆ పార్టీని వీడి సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు,ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ తెలంగాణ వస్తే నీళ్లు నిధులు నియామకాలని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి కుటుంబం మాత్రమే అన్ని రకాలుగా లబ్ధి పొందిందని తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఏ ఒక్కరికి ఉద్యోగం రాలేదని అన్నారు.రాష్ట్ర ప్రజానీకమంతా మీరు చెప్పే మాయమాటలు నమ్మి మరోసారి మోసపోరని మార్పు మొదలైంది రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అన్నారు.మీ పాలనపై విరక్తి చెంది అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డులతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.పరకాలలో ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని కమీషన్లు దండుకోవడం తప్ప మరొకటి చేయలేదని అన్నారు.సీసీ రోడ్ల నుండి మొదలుపెడితే చెక్ డ్యామ్ ల వరకు కమీషన్లు కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు.ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీకి పతనం ఖాయమైందని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్ని వర్గాల ప్రజలకు సమాన అభివృద్ధి లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గన్నోజు శ్రీనివాస చారి, జిల్లా నాయకులు హరిబాబు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అచ్చ నాగరాజు, జిల్లా నాయకులు మందాడి లక్ష్మారెడ్డి, ఎస్ సి సెల్ మాజీ మండల అధ్యక్షుడు మెట్టుపల్లి ఏలియ,సీనియర్ నాయకులు ఐలయ్య, దండ నరేష్ , గాందినగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లకుంట్ల రవి, కోడూరి శ్రీనివాస్,మల్లయ్య, నగేష్, దేవేందర్,వీరస్వామి,కట్టస్వామి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# చల్లా గెలుపుకై యూత్ నాయకుల ప్రచారం



సంగెం: నవంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని
తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా నాయకులు తిమ్మాపురం గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వేల్పుల అఖిల్ యాదవ్ అధ్వర్యంలో గ్రామంలోని ఆసరా పెన్షన్ ,కల్యాణలక్ష్మి , గృహలక్ష్మి లబ్ధదారులను కలిసి పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి
కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వాడవాడల ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల వైస్. ఎం.పి.పి బుక్క మల్లయ్య,సొసైటీ ఛైర్మన్ వేల్పుల కుమారస్వామి, యాదవ్, గ్రామ సర్పంచ్ గన్ను శారదా - సంపత్ , గ్రామ యూత్ ఇంఛార్జి చిర్ర రాజు , యూత్ ప్రధాన కార్యదర్శి బషబోయిన మణికంఠ , గ్రామ అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి , ప్రధాన కార్యదర్శి పండుగ ప్రశాంత్ ,కోడూరి రాజు ,వార్డ్ మెంబర్ పోషల రాజేష్.యూత్ నాయకులు పోషాల మధు ,మాధినేని శ్రీరామ్,వరకాల ప్రదీప్ , కొల్కనూరి సందీప్ , మాంకలి రవితేజ , వేల్పుల రాంప్రసాద్ , ఇటికల కరుణానిధి , ప్రేమ్ కుమార్.

## రఘునాథపల్లి లో భారీగా గంజాయి పట్టివేత

జనగామబ్యూరో రఘునాథపల్లి నవంబర్ 24 మేజర్ న్యూస్
రఘునాథపల్లి మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక పోలీసులు 23 కిలోల 860 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం జార□ండ్ రాష్ట్రానికి చెందిన మనోజ్ సామ్ దేవ్ విశాఖపట్నం నుండి ఈ గంజాయిని తీసుకొస్తున్నట్లు గుర్తించారు. ఈ గంజాయిని విశాఖపట్నం నుంచి మహారాష్ట్ర ప్రాంతంలోని కళ్యాణ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లే భాగ్యనగర్ రైలు లో గంజాయి తరలిస్తూన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు రఘునాథపల్లి రైల్వే స్టేషన్ లో దిగిన వ్యక్తిని స్థానిక పోలీస్ లు తనిఖీ చేయగా గంజాయి దొరకడంతో వాటిని సీజ్ చేశారు.గంజాయి విలువ 6, 06,500 రూపాయలు ఉంటుందని తెలిపారు.ఎస్సై రఘుపతి స్పెషల్ స్క్వాడ్ సభ్యులు రఘునాథపల్లి ఎంపీడీవో ఎండి హసీమ్ ఇతర సిబ్బంది గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించమని సీఐ ఎడ్లవెల్లి శ్రీనివాస్ తెలిపారు.



## పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రాలి**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 24 మేజర్ న్యూస్:
జిల్లాలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ పై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ,లి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమకు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం నిర్వహిస్తున్నామని,భూపాలపల్లి లోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 7 పోస్టల్ బ్యాలెట్ బూత్ లు, పోలీస్ సిబ్బంది కోసం జిల్లా పోలీస్ కార్యాలయంలో 1 పోస్టల్ బ్యాలెట్ బూత్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 656 మంది ,ఇతర నియోజకవర్గంల నుండి1832 మంది మొత్తం 2488 మంది ఫారం 12 సమర్పించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను నవంబర్ 26, 27 తేదీలలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే , అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి రమాదేవి, సి.పి. ఓ . సామ్యూల్ , డి.ఎఫ్.ఓ.అవినాష్ డి.పి. ఓ ఆశా లత, తహసిల్దార్ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం మీకు అందుబాటులో ఉంటూ మీ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటా - కడియం శ్రీహరి




**లింగాలగణపురంనవంబరు.24.మేజర్ న్యూస్ (సూర్య)**
నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడు తోడుగా ఉంటానని మీకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాననిఅన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా లింగాల ఘనపూర్ మండలం లోని సిరిపురం.జిడికల్.గుమ్మడవేల్ల.లింగాలఘణపురం. గ్రామలనందు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, యం.ఎల్.సి కడియం శ్రీహరి . ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ గతంలో ఉన్న తెలంగాణకు నేటి తెలంగాణకు ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మవద్దని కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని కోరుకోవాలిఅన్నారు.నియోజకవర్గ ఓటర్ల ఆత్మగౌరవానికి ఎలాంటి భంగం కలుగకుండా వారి విలువ పెంచేలా కృషి చేస్తానని కడియం శ్రీహరి అన్నారు.కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే తెలంగాణకు మళ్లీ కష్టాలు మొదలవుతాయని, ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీపీ జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీ మాధవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థను ముంచిందే కాంగ్రెస్

**కార్మికుల పక్షాన నిలబడింది మేమే**
**15000 డిపెండింగ్ ఉద్యోగాలు ఇచ్చాం**
**ఆలోచించి ఓటేయండి**
**ఐదేళ్ల భవిష్యత్ మీ చేతుల్లో వుంది**
**ఓటును బ్రహ్మాస్త్రంగా వాడాలి**
**తెలంగాణ కోసమే పుట్టింది బిఆర్ఎస్.**
**నీటి తీరువా రద్దు చేశా24 గంటల కరెంటు ఇస్తున్నాం**
**కాంగ్రెసోళ్ళు రైతుబంధు దుబారా అంటున్నారు**
**ఎకరానికి రైతు బందు రూ .15000 ఇస్తా..**
**ధరణి తీసేస్తే భూములు గోల్ మాలే..**
**మళ్లీ పటేల్ పట్వారి వ్యవస్థ కావాలా.**
**ధరణితో రైతుబంధు కావాలా..**
**భూపాలపల్లి ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్**





భూపాలపల్లి సూర్యప్రతినిధి నవంబర్ 24 మేజర్ న్యూస్: సింగరేణి సంస్థను ముంచేసింది కాంగ్రెస్ పార్టీయెనని కానీ కార్మికుల పక్షాన నిలబడి 15000 డిపెండింగ్ ఉద్యోగాలు ఇచ్చింది మేమేనని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డిల ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ



సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ

భూపాలపల్లి నియోజకవర్గం ప్రజలు ఆలోచించాలి ఎవరు నిలుచుంటే ఎమ్మెల్యేగా ఉంటే అభివృద్ధి జరుగుతుందో ఎవరి చేతుల్లో ఈ రాష్ట్రం సురక్షితంగా ఉంటుందో నిర్ణయం తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు మన అభ్యర్థి వెంకటరమణారెడ్డి వ్యక్తిత్వాన్ని చూడాలన్నారు.బిఆర్ఎస్ చరిత్ర మీకు తెలుసు, మీ కళ్ళ ముందే పుట్టిన ఈ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను పరిరక్షించుకునేందుకు తెలంగాణ అభివృద్ధి చేసేందుకే మీ ముందుకు వచ్చిందని 15 సంవత్సరాల సుదీర్ఘ రాజీలేని పోరాటాల అనంతరం తెలంగాణ సాధించుకున్నామని ఆ తర్వాత అనేక రంగాల్లో మంచి పనులు చేసుకుని గతంలో ప్రధాన సమస్యలుగా ఉన్న మంచినీటి సమస్యలను తీర్చుకున్నామని వ్యవసాయ రంగాన్ని గతంలో కంటే మెరుగ్గా బాగు చేసుకున్నామని పేదల సంక్షేమం కోసం ఆసరా పెన్షన్లు లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టుకున్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు

రమణారెడ్డి ని గెలిపించి తిరిగి అసెంబ్లీకి పంపిస్తే ఆసరా పెన్షన్లు 5000 వరకు పెరుగుతాయని

రైతాంగం గురించి ఆలోచించి కూడా కాల్వల ద్వారా కూడా వ్యవసాయ పంటలు పండిస్తే పన్నులు వేసే పరిస్థితి ఉండే 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్నామని

దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రైతుబంధు పుట్టించిందే కేసిఆర్ అన్నారు.రైతు మరణించిన వారం రోజులలోపే ఐదు లక్షల ప్రమాద బీమా అందిస్తున్నామని మీరు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి నష్టం వాటిల్లినప్పటికి నేరుగా కల్లాల వద్దనే కొంటుందన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు

రేవంత్ రెడ్డి అంటున్న మాటలు ప్రజలు ఒకసారి ఆలోచించాలని రైతుబంధు కొనసాగాలంటే రమణారెడ్డిని గెలిపించి పంపించండి 10,000 ఉన్న రైతుబంధును 16000 చేస్తామని అన్నారు

రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు చాలు అంటున్నాడు మళ్ళీ వెంకటరమణారెడ్డిని గెలిపించి పంపించండి 24 గంటల విద్యుత్ ఇలాగే కొనసాగుతుందని

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తారంట విజ్ఞులైన ప్రజలందరూ ఆలోచించాలని ఇది రైతులకు జీవన్మరణ సమస్య అని ముఖ్యమంత్రి అన్నారు భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచించి గండ్ర వెంకటరమణ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలని ప్రజలను కోరారు.

# పార్టీల చరిత్రను పరిశీలించి అభ్యర్థులకు ఓటెయ్యండి

**ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 24 (మేజర్ న్యూస్)**

ములుగు జిల్లాకు ప్రగతి పథంలో మరింత ముందుకు తీసుకు వెళ్తూ వెలుగులు నింపాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి భారీ సంఖ్యలో టిఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే ములుగు ఓ జ్యోతిలా వెలుగుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ములుగు పట్టణంలోని తంగేడు స్టేడియంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన కెసిఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కష్టాలు కన్నీళ్లు తప్ప అభివృద్ధి జరగలేదని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అని రంగాల్లోనూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామన్నారు. ఇక్కడ కొన్ని పనులు కావాల్సి ఉన్నది. ఎమ్మెల్యేగా నువ్వు ఏ పార్టీలోనైనా ఉండొచ్చు గాక, తప్పకుండా ముఖ్యమంత్రిని కలసి, గవర్నమెంట్‌లో ఉన్నవాళ్లతో మాట్లాడాలి. మీ ఎమ్మెల్యే ఎన్నడూ రాలే, ఏం అడగలే, మాకు తోచినవి.. తెలిసినవి.. మా పార్టీవాళ్లు చెప్పిన పనులు చేసుడే తప్ప ఆమె వచ్చి ఎన్నడూ ఎది అడుగదు. ఏం చేసిర్రు మీరు అంటే.. ఏం చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో మంచినీరు, కరెంటు, రైతుబంధు ఇచ్చార అని ప్రశ్నించారు. మరి ఇవాళ ఇవన్నీ మేం ఇచ్చాం. కాంగ్రెస్ కాలంలో పోడు భూములు పంచారా, ఇవాళ మేం పంచినం కదా.. ప్రజల క్షేమం కోసం ఏరోజైనా ఆలోచించేది మేమన్నారు. కాంగ్రెస్ రాజ్యం వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తరట. ఇందిరమ్మ రాజ్యంలో ఏం మంచిగుండె.



ఎన్‌కౌంటర్లు, కాల్చి చంపుడు.. ఎమర్జెన్సీపెట్టి జైళ్లలో వేసుడు, ఓ బానిస బతుకుల్లా ఉండేదని అన్నారు. అటువంటి దుర్మార్గమైన ఇందిరమ్మ రాజ్యం ఉన్నప్పుడే బడే నాగజ్యోతి తండ్రి ఉద్యమాల్లో పోయి అమరుడైండని గుర్తు చేశారు. ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిండని, ఆయన స్వార్థం కోసం బలి కాలేదని, ప్రజల పక్షాన కొట్లాడేందుకు వెళ్లి బలయ్యారన్నారు. అలాంటి వ్యక్తి బిడ్డ నాగజ్యోతి చరిత్ర మీకు తెలుసన్నారు. తల్లిలేదు తండ్రి లేడు.. ములుగు ప్రజలే నా తల్లిదండ్రులని చెప్పింది. నేను మీ అందరినీ కోరుతున్నా. ఆమె కష్టపడి చదువుకున్నది. ఉన్నత విద్యావంతురాలుగా ఎదిగింది. సర్పంచ్‌గా పని చేసి ఇవాళ జిల్లా పరిషత్ చైర్మన్ హోదాకు వచ్చిందన్నారు. నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే ములుగు ఓ జ్యోతిలా గ్యారంటీగా వెలుగుతుందన్నారు. నాగజ్యోతిని గెలిపిస్తే నేను ఇక్కడే రెండురోజులు క్యాంప్‌లో ఉండి స్వయంగా మీతోని మాట్లాడి, ఎక్కడ ఏం అవసరాలున్నయో వందశాతం చేసే బాధ్యత నాది అని మనవి చేస్తున్నానన్నారు. నియోజకవర్గంలో పోడు భూముల సమస్య ఉండేది. 47 వేల పైచిలుకు పోడు భూముల పట్టాలు ఇప్పటివరకు పంపిణీ చేసామన్నారు. గిరిజనేతరులకు సైతం పోడు పట్టాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు గెలిచేది లేదు సచ్చేది లేదు. ఇవాళ నేను తిరిగేది 80వ నియోజకవర్గం కావొచ్చు. ఇంకో 20 తిరిగితే అయిపోతది. కాంగ్రెస్ ది ఏం గాలి లేదు.. తుస్సుమన్నది. ఎక్కడా ఏం లేదు, అది వచ్చేది లేదు. సచ్చేది లేదన్నారు. పోయిన ఎన్నికల్లో ఇక్కడి అభ్యర్థిని గెలిపించకుంటే నేను మీ మీద అలుగలేదు. కానీ, ఇప్పుడుమాత్రం పంచాయితీ పెట్టుకుంటా నని అన్నారు. ములుగు అభివృద్ధి కావాలంటే గవర్నమెంట్ ఉండే పార్టీ గెలిస్తేనే మంచి లాభం జరుగుతుంది. పనులు ఎక్కువ జరుగతయని పేర్కొన్నారు. నాగజ్యోతి ఇక్కడే పుట్టింది ఇక్కడే పెరిగింది కుటుంబ త్యాగాలు మీకు తెలుసు అందరూ బడే నాగజ్యోతిని దీవించండి. మీకు కావాల్సిన పనులన్నీ చేసినపెడుతాను అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ములుగు ప్రాంతానికి మెడికల్ కాలేజీ మంజూరు చేశామని, ఏటూరునాగారంలో డయాలసిస్ సెంటర్ ఇచ్చామన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ లకు తెలంగాణ రాష్ట్రం రావాలని ఎన్నోసార్లు మొక్కుకున్నామని గుర్తు చేసుకున్నారు. ములుగు జిల్లాలో మెడికల్ కాలేజీ వస్తదని ఎప్పుడైనా ఊహించారా.. మెడికల్ కాలేజీ అంటే 400 పడకల ఆసుపత్రి, దాంతో నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కోర్సులు వచ్చి బ్రహ్మాండమైన వైద్య సదుపాయాలు ఇక్కడే అందుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన కేసీఆర్ అడుగుజాడల్లో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈరోజుల్లో ఒక ఎమ్మెల్యేగా నిలబడాలంటే కోట్ల రూపాయలు ఉన్నవారికి సాధ్యమవు తుందని, నిరుపేద



బిడ్డ అయిన మీ నాగజ్యోతికి అవకాశం ఇచ్చిన కెసిఆర్ నమ్మకాన్ని నిలబెట్టేలా తనను గెలిపించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తపనపడే కేసీఆర్ ఆలోచనల నుంచి సంక్షేమ పథకాలు పుట్టుకొస్తాయని అన్నారు. పేద ప్రజల కోసం పోరాటం చేసి అమరులైన తల్లిదండ్రులు లేకున్నా మీరంతా నన్ను బిడ్డలా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ములుగు జిల్లా ఇన్చార్జి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మణరావు, కార్పొరేషన్ చైర్మన్లు సతీష్ రెడ్డి,మెట్టు శ్రీనివాస్,ప్రకాష్ రావు, వరంగల్ ఎక్స్ జెడ్పీ చైర్మన్ సాంబరావు, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, సీనియర్ నాయకుడు, ధరమ్ సింగ్, తెలంగాణ ఉద్యమ వ్యవస్థాపక నాయకుడు గోపాల్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.